# 7

# మానవ ప్రమాణమును బట్టి ఘనమైన రాజు

## ఇశ్రాయేలు రాజైన ఒమ్రీ

## (1 రాజులు 16:23-28)

అనేక రాజకీయ హత్యల ఫలితంగా, ఇశ్రాయేలు రాజులు ఒకరి తరువాత ఒకరు త్వరగా గతించిపోయి, ఒమ్రీ అధికారానికి వచ్చి పెన్నెండు సంవత్సరాలు సింహాసనాన్ని కాపాడుకొన్నాడు. అయినప్పటికి, ఈ రాజును గూర్చి మనకు కొద్దిగా మాత్రమే తెలుసు. ఒమ్రీ గురించి 1 రాజులు ఈ విధంగా చెబుతుంది.

> యూదా రాజైన ఆసా యేలుబడిలో ముప్పది యొకటవ సంవత్సరమున ఒమ్రీ ఇశ్రాయేలు వారికి రాజై పండ్రెండు సంవత్సరములు ఏలెను; ఆ పండ్రెండింటిలో ఆరు సంవత్సరములు అతడు తిర్సాలో ఏలెను. అతడు షెమెరునొద్ద షోమ్రోను కొండను నాలుగు మణుగుల వెండికి కొనుక్కొని ఆ కొండమీద పట్టణ మొకటి కట్టించి, ఆ కొండ యజమానుడైన షెమెరు అనునతని పేరునుబట్టి తాను కట్టించి పట్టణమునకు షోమ్రోను అను పేరు పెట్టెను.
>
> ఒమ్రీ యెహోవా దృష్టికి చెడుతనము జరిగించి, తన పూర్వికులందరికంటె మరి దుర్మార్గముగా ప్రవర్తించెను. అతడు నెబాతు కుమారుడై దేవతలను పెట్టుకొని, ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాకు కోపము పుట్టించెనో, దానిని అనుసరించి ప్రవర్తించెను. ఒమ్రీ చేసిన ఇతర కార్యములను గూర్చియు అతడు అగుపరచిన బలమును గూర్చియు ఇశ్రాయేలు రాజుల వృత్తాంతముల గ్రంథమందు వ్రాయబడియున్నది. ఒమ్రీ తన పితరులతో కూడ నిద్రించి షోమ్రోనులో సమాధియందు పాతి పెట్టబడెను, అతని కుమారుడైన అహాబు అతనికి మారుగా రాజాయెను (1 రాజులు 16:23-28).

ఒమ్రీని గూర్చి మనకు తెలిసిందంతా, భయంకరమైన అంతర్యుద్ధంలో మొదట జిమ్రీని ఆ తరువాత తిబ్నీనిని ఓడించి (1 రాజులు 16:15-22) రాజైనట్లు బైబిలు నుండి తెలుసుకొంటాము. కొంతకాలం తిర్సానుండి పరిపాలించిన తరువాత అతడు తన రాజధానిని అక్కడనుండి షోమ్రోను పట్టణానికి మార్చాడు, ఇశ్రాయేలీయులను పూర్తిగా పండ్రెండు సంవత్సరాలు పరిపాలించాడు, మరియు అతడు అపఖ్యాతి పొందిన రాజైన అహాబుకు తండ్రి, మరియు అతడు "యెహోవా దృష్టికి కీడు చేశాడు."[1]

తన పరిపాలనలో కొన్ని నెరవేర్చినట్లు గ్రంథం సూచిస్తుంది, "అతడు చూపిన బల పరాక్రమును" (16:27) ఉదహరిస్తుంది; కాని అతడు నెరవేర్చిన వేటిని గురించి గ్రంథం చెప్పుట లేదు. కాబట్టి, బైబిలు తెలియజేసిన దానిని బట్టి, చుట్టుప్రక్కల రాజులు ఇశ్రాయేలు రాజైన ఒమ్రీని ఒక గొప్ప రాజుగా గుర్తించారు. వాస్తవానికి, సుమారు క్రీ.పూ. 9వ శతాబ్దము మధ్యప్రాంతంనుండి, వంద సంవత్సరాలకు పైగా ఇశ్రాయేలు "ఒమ్రీ దేశము"గా గుర్తించబడినది.

ఒమ్రీని గురించి అంద్రే పారట్ ఇలా చెప్పాడు. "అతడు వాస్తవికమైన, సామర్థ్యముగల

రాజు, శక్తివంతమైన యుక్తిగలవాడు; అంతేకాక రాజకార్యదురంధరుడు, రాయబారి, మరియు సైనిక సామర్థ్యముతో నిస్సందేహమైన గుణలక్షణాలను ప్రదర్శించినట్లు గుర్తింపబడినది."[2]

అంతటి ప్రాముఖ్యం గల రాజుకు బైబిలులో ఎందుకు అంత తక్కువ స్థలము కేటాయించబడినది? బైబిలులో చరిత్ర కనుగొను ఒక కారణం ఏమంటే కచ్చితమైన చారిత్రిక ఆధారాలు చేర్చబడినప్పటికి – అది ఎన్నుకొనబడిన చరిత్ర కేవలం ఏమి జరిగిందో చెప్పాలన్న కుతూహలం దైవ ప్రేరిత రచయితలకు లేదు. దానికంటే, ఈ లోకంలోనికి రక్షణ ఎవరి ద్వారా వస్తుందో, దేవుని ప్రజలైన వారి కథను రచయితలు చెబుతున్నారు. రాజులు (వారు మంచివారో చెడ్డవారో, వారి ఆరాధన సత్యమైనదో అసత్యమైనదో) సాధించిన లౌకిక విషయాలకంటే, వారి ఆత్మీయ చరిత్ర వ్రాయటం రచయితల ఉద్దేశమై యున్నది.

## మన కొరకు పాఠాలు

*మనిషి చూచినట్లుగా దేవుడు చూడడు.* ఆయన గొప్పతనము యొక్క స్థాయి వేరే విధంగా ఉంటుంది. దేవుని దృష్టిలో గొప్పవారు ఆయన చిత్తాన్ని నెరవేర్చి, ఇతరులకు సేవ చేస్తారు. జీవగ్రంథములో అతని పేరు వ్రాయబడక పోయినట్లయితే (లూకా 10:20; కీర్తనలు 69:28 చూడుము), ఒకడు ఎన్ని గౌరవసన్మానాలు స్వీకరించినా అదెందుకూ కొరగాదు, అతడు దేవుని దృష్టిలో ఏమీ సాధించినవాడు కాదు.

మనకు ఆ సందేశం అవసరం. నేనొకసారి "Who's Who" (ఎవరెవరు) అనే పుస్తకం చూచినప్పుడు నా పేరు అందులో లేకపోవటం నాకు బాధకలిగించినట్లు నాకు గుర్తుంది. నేను దానిలో చూచినప్పుడు నా అభిమానుల పేర్లు కొన్ని కనిపించాయి – అయితే గొప్ప సిలువ యోధుల పేర్లు దానిలో లేవు అప్పుడు నాకది పర్వాలేదు అనిపించింది. మానవులు జమ చేసిన గొప్ప ప్రసిద్ధి వ్యక్తుల పేర్ల జాబితాలో వారి పేర్లు లేనప్పటికి, దేవుని "Who's Who" (ఎవరెవరు) పుస్తకములో వారి పేర్లు ఉంటాయి.

విజయాలను ప్రజలు కొలిచినట్లు దేవుడు కొలవడు. లోకానికి, ఒమ్రీ గొప్ప రాజులలో ఒకడు. దేవునికి కేవలం ఆయన దృష్టిలో కీడు చేసిన మరొక రాజు అంతే.

నీ సంగతేమిటి? నీవు దేవుని గొప్ప తనపు స్థాయికి చేరావా?

---

సూచనలు

[1]ఒమ్రీ, ఆహాబుతో కూడ కలిసి మీకా 6:16లో వ్యతిరేకముగా మాట్లాడబడ్డారు. [2]André Parrot, *Samaria: The Capital of the Kingdom of Israel,* trans. S. H. Hooke (London: SCM Press, 1958), 12.

# ఇశ్రాయేలు రాజైన ఒమ్రీ కుటుంబము




తారీఖులన్నీ క్రీ.పూ.
వివాహాన్ని తెలుపుతుంది.

[1]సీదోనీయుల రాజైన, ఎత్బయలు, “సీదోను, తూరు ముఖ్య పట్టణాలు, సముద్ర తీరాన ఉన్న పోయెనేషియా ప్రాంతానికి రాజు” (André Parrot, *Samaria: The Capital of the Kingdom of Israel,* trans. S. H. Hooke [London: SCM Press, 1958], 26, n. 1).